క్లుప్తంగా

సీఎం జగన్‌ను కలిసిన ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

దెందులూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని శుక్రవారం ఆయన కార్యాలయంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి కలిశారు. దెందులూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, పరిష్కరించాల్సిన సమస్యలు, మంజూరు చేయాల్సిన నిధులపై చర్చించారు. ఆయన వెంట విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు ఉన్నారు.

విద్యుత్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాల పెంపు

దెందులూరు: రాష్ట్రంలో విద్యుత్ శాఖ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పిందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. ఉద్యోగుల వేతనాలు పెంచుతూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ ఉత్తర్వుల వల్ల రాష్ట్రంలో 27 వేల మంది ఉద్యోగులకు నేరుగా లబ్ధి చేకూరుతుందని అన్నారు. జీతం రూ. 21 వేలు దాటిందని, వేతనాలను 37 శాతం పెంచుతూ జారీ చేసిన ఉత్తర్వుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేర్కొన్నారన్నారు. ఉద్యోగుల పక్షపాతిగా ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు.

శాంతియుతంగా జీవనం సాగించాలి



శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న మానవత సభ్యులు

ఉంగుటూరు: ప్రతి ఒక్కరూ శాంతియుతంగా జీవనం సాగించాలని మానవత రీజియన్ చైర్మన్ పుప్పాల గోపి అన్నారు. శుక్రవారం నారాయణపురంలో మానవత ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు శాంతియుతంగా, స్వేచ్ఛగా జీవించే హక్కు భారత రాజ్యాంగం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో మానవత మండల చైర్మన్ గుణ్ణం బుల్లియ్య, ఉప సర్పంచి అడపా శ్రీను, మానవత అధ్యక్షుడు గంజి రవి, మానవత కమిటీ సభ్యుడు బొమ్మిడి అప్పారావు, అడపా శోభారాణి, ఉషోదయ హైస్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం

దెందులూరు: దాత తోట రామకృష్ణ గురువారం గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ విద్యాకళాశాలలో ఐదుగురు విద్యార్థులకు రూ. 10 వేలు ఆర్థిక సాయం అందించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. నత్తానియేలు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసాద్, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ కే.శ్యామల, ఫిజికల్ డైరెక్టర్ రమేష్, విజయలక్ష్మి దాతను అభినందించారు.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

ఏలూరు (ఆర్ఆర్‌పేట): పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని ఏలూరు సెంట్రల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తోట ఎడ్వర్డ్ సూచించారు. ఏలూరు సెంట్రల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నా మొక్క.. నా శ్వాస నినాదంతో శుక్రవారం ఏలూరు పరిసర ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. విద్యార్థులతోనే పాఠశాల ఆవరణల్లో మొక్కలు నాటించినట్టు ఎడ్వర్డ్ తెలిపారు. ఈ ఏడాది 50 వేల మొక్కలు పంపిణీ చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. విద్యార్థి దశ నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములను చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జీఎస్టీ కోఆర్డినేటర్ సీహెచ్ అవినాష్ రాజు, ఏవీఎం రావు, ఇంటి నిర్మల, సి.గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యువతులకు కౌన్సెలింగ్

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఏలూరు నగరంలో భిక్షటన చేస్తూ వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్న కొందరు యువతులు, మహిళలకు ఏలూరు త్రీ టౌన్ సీఐ కోమకుల శివాజీ కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎన్ఆర్ పేట, నగరంలోని పరిసర ప్రాంతాల్లో గుజరాత్ ప్రాంతం నుంచి వచ్చిన కొందరు యువతులు, మహిళలు వాహనదారులు, ప్రజలను అడ్డగిస్తూ డబ్బులు ఇవ్వాలంటూ డిమాండ్ చేయడంతో స్థానికులు త్రీ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మహిళలను అదుపులో తీసుకుని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ నుంచి వచ్చినట్లుగా గుర్తించిన సీఐ శివాజీ వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. ప్రత్యేకంగా ఆటోలో ఎక్కించి ఏలూరు రైల్వే స్టేషన్‌కు పంపించి స్వగ్రామాలకు వెళ్లేలా చర్యలు చేపట్టారు.

సచివాలయ కన్వీనర్లు పార్టీకి, ప్రజలకు వారధులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు



హాజరైన సచివాలయ కన్వీనర్లు

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- గణపవరంలో జేసీఎస్ క్యాడర్‌కు బీమా నమోదు కార్యక్రమం

గణపవరం(నిడమర్రు): గ్రామ సచివాలయ కన్వీనర్లు పార్టీకి ప్రజలకు వారధులుగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చెయ్యాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. గణపవరం కేవీపీ కళ్యాణ మండపంలో శుక్రవారం ఉంగుటూరు నియోజకవర్గం స్థాయిలో సచివాలయ కన్వీనర్లు (జేసీఎస్), ప్రజాప్రతినిధులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు, జగనన్న సురక్ష వంటి ప్రచార కార్యక్రమాలను సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు (జేసీఎస్ క్యాడర్) విజయవంతం చేశాయన్నారు. జేసీఎస్ నెట్‌వర్క్‌ని ప్రవేశ పెట్టినప్పటి నుంచి వారందరికీ బీమా అమలవుతోందన్నారు. ఆ దిశగా ప్రతి సచివాలయ కన్వీనర్లకు బీమా నమోదు కార్యక్రమం చేపట్టామన్నారు. ఈనెల 18 నుంచి సెప్టెంబర్ 10 వరకూ ఆయా గ్రామ సచివాలయల కన్వీనర్లు గృహసారథులతో సమావేశాలు ఏర్పాటు చేసుకుని గృహసారథులందరికీ బీమా నమోదు ప్రారంభిస్తున్నామన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ అనేది ప్రజల నినాదమన్నారు. గృహసారథులు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల సంతృప్తి స్థాయిని తెలుసుకుని ఏమైనా లోపాలుంటే పరిష్కరించేలా కృషి చెయ్యాలని వాసుబాబు సూచించారు. రాజోలు నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ గాదిరాజు సుబ్బరాజు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా నాలుగేళ్ల కాలంలోనే సంక్షేమ పథకాల ద్వారా పేదల ఖాతాల్లో రూ.2లక్షల కోట్లు సీఎం జగన్ నేరుగా జమ చేసారన్నారు. కరోనాతో ఆర్థిక ఇబ్బందులున్నా పేదల సంక్షేమం కోసమే సీఎం తపిస్తున్నారన్నారు. ఉంగుటూరు నియోజకవర్గం పార్టీ ఇన్‌చార్జి వేండ్ర వెంకటస్వామి మాట్లాడుతూ ముందుగానే సంక్షేమ క్యాలెండర్ ప్రకటించి అమలు చేస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతోపాటు అగ్రవర్ణ పేదలకు చేయుత అందించి పైకి తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు.

'వై ఏపీ నీడ్స్ వైఎస్ జగన్'పై వర్క్‌షాప్

ఈ సందర్భంగా 'వై ఏపీ నీడ్స్ వైఎస్ జగన్' అనే అంశంపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో పలువురు కన్వీనర్లు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబు కన్వీనర్లు, గృహసారథులకు పార్టీ ఇస్తున్న భరోసా, భవిష్యత్తు కార్యాచరణపై దిశా నిర్దేశం చేసి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రజల చెంతకు తీసుకెళ్లి రానున్న ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలు పట్టం కట్టేలా కృషి చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు దేవరపు సోమలక్ష్మి, తుమ్మగంటి రంగాభవాని, కొరుపల్లి జయలక్ష్మి, ఎంపీపీలు ధనుకొండ ఆదిలక్ష్మి, అర్ధవరం రాము, కనుమాల రామయ్య, గంటా శ్రీలక్ష్మి, మండల కన్వీనర్లు సంకు సత్యకుమార్, మరడ వెంకట మంగారావు, దండు రాము, మండల సచివాలయ కన్వీనర్లు నౌడు అచ్యుతరామారావు, మద్దాల రామకృష్ణ, మద్దుల రాజా, పెనుగొండ బాలకృష్ణ, సీనియర్ నేతలు నడింపల్లి సోమరాజు, మాజేటి సురేష్ తదితరులున్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ కోర్సుల్లో ప్రవేశాలు ప్రారంభం



భీమడోలులో వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కోఆర్డినేటర్, అధ్యాపకులు

భీమడోలు: భీమడోలులోని రత్న డిగ్రీ కళాశాలలో 2023–24 విద్యాసంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ద్వారా టెన్త్, ఇంటర్ కోర్సుల్లో చేరేందుకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని కళాశాల కోఆర్డినేటర్ బోయిన అమర్‌నాథ్ అన్నారు. భీమడోలులో శుక్రవారం వాల్‌పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనివార్య కారణాల వల్ల చదువు మధ్యలో మానేసిన యువతీ యువకులు ఓపెన్ టెన్త్, ఇంటర్ కోర్సుల్లో చేరి వాటిని పూర్తి చేయవచ్చని తెలిపారు. అన్ని వర్గాలకు చెందిన వారంతా విధిగా టెన్త్, ఇంటర్ కోర్సులను పూర్తి చేయడం ద్వారా మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి పి.బాలు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

- ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి
- కొండలరావుపాలెంలో పోస్టర్ల ఆవిష్కరణ



కొండలరావుపాలెంలో జాబ్‌మేళా పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

పెదవేగి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్ జిల్లా కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో వట్లూరు సర్ సి.ఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల్లో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. శుక్రవారం పెదవేగి మండలం కొండలరావుపాలెం ఎమ్మెల్యే కార్యాలయంలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్ అధికారులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జాబ్‌మెళా నిర్వహణకు ఎమ్మెల్యే కొఠారి అబ్బయ్య చౌదరి సహకారం కావాలని కోరారు. దెందులూరు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు సుమారు 26 మంది కంపెనీలతో ఈనెల 25న ఉదయం 9 గంటల నుంచి జాబ్ మేళా నిర్వహించి 2వేల మందికి ఉపాధి కల్పిస్తామని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఈ.తమ్మాజి రావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొఠారి అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ నియోజకవర్గంలోని యువతీయువకులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు. మెగా జాబ్ మేళాకు సంబంధించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు.

ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి పరామర్శ

దెందులూరు: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న గాలాయగూడెం కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ తోట అచ్చియ్యను శుక్రవారం ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి పరామర్శించారు. ప్రమాద వివరాలు, వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. విశ్రాంతి తీసుకుని త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామంలో ఇటీవల మృతి చెందిన పూజారి సత్యనారాయణ, మారసాని నాగమణి ఇళ్లకు వెళ్లారు. సత్యనారాయణ, నాగమణి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. సంతాపం తెలియజేశారు. పార్టీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, గాలాయగూడెం సర్పంచ్ చిలకా వెంకటసుబ్బారావు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అంబటి లక్ష్మణరావు, నాయకులు పెద్దిశెట్టి బసవయ్య, తోట వెంకన్న, గంటా సుబ్బారావు, సొంగా వెంకటేశ్వరరావు తదితరులున్నారు.

ప్రజల సంక్షేమానికి పాటుపడిన పాలకుడు పాపన్న గౌడ్



సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నేతలు

పెదవేగి : మొగల్ చక్రవర్తుల పరిపాలన కాలంలో వారిని ఎదిరించి గోల్కొండ కోటను ఏలిన ఏకైక వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు తొంట త్రిమూర్తి గౌడ్ అన్నారు. శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని పెదవేగి మండలం కూచింపూడి, న్యాయంపల్లి గ్రామాల సరిహద్దులో ఏర్పాటుచేసిన ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా త్రిమూర్తి గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గోల్కొండ కోటను పరిపాలించే సమయంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమంకోసం పాటుపడ్డారని అన్నారు. గౌడ సంఘం సభ్యులు బొల్లా హనుమంతరావు, బెజవాడ రాంబాబు ,బొల్లా లక్ష్మీనారాయణ, బొల్లా నాని, బల్ల వెంకన్న, పామర్తి లక్ష్మీనారాయణ, తాతా మురళి, బొల్లా వెంకటేశ్వరరావు, మల్లెల సూరిబాబు, బెజవాడ రాంబాబు, బొల్లా రామకృష్ణ, బొల్లా బ్రహ్మం, శివశంకర్, అంజిబాబు, సాయిబాబు, సీహెచ్ నాగేశ్వరరావు, కిషోర్ పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజీషియన్ పేదల పాలిట వరం



సచివాలయం పరిధిలో ఇంటికివెళ్లి సేవలందిస్తున్న వైద్యాధికారిణి కల్యాణ్ మహేశ్వరి

భీమడోలు: ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం పేదల పాలిట వరమని పూళ్ల వైద్యాధికారిణి కె.కల్యాణ్ మహేశ్వరీ అన్నారు. పూళ్ల పీహెచ్‌సీ పరిధిలోని భీమడోలు సచివాలయం–2, 3 పరిధిలోని శుక్రవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా రోగుల ఇంటింటికీ వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందించారు. 136 మంది బీపీ, సుగర్, గర్భిణులు, బాలింతలు, సాధారణ రోగులకు వైద్య పరీక్షలు చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంటింటికీ వచ్చి ప్రజల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని వారికి సకాలంలో వైద్యం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. దేశంలో ఎక్కడా లేనటువంటి ఈ విధానాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అమలు చేస్తున్నారన్నారు. అనంతరం ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్, ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలపై పురవీధుల్లో అవగాహన ర్యాలీ, ప్రదర్శన చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవోలు సీహెచ్ శ్రీనివాస్, కిషోర్, ఎఎన్‌ఎంలు మురళీ, రమేష్, ఆశావర్కర్లు, ఎంఎల్‌హెచ్‌పీ, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైయిన్ల నిర్మాణం పరిశీలన



డ్రైయిన్ల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి చల్లా మేరీరాజు

దెందులూరు: దళితుల అభివృద్ధికి, సౌకర్యాల కల్పనకు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి తొలి ప్రాధాన్యతనిస్తున్నారని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి చల్లా మేరీరాజు, స్థానిక పంచాయతీ వార్డు మెంబరు రాజేష్, ఎంపీటీసీ తోట విజయ లక్ష్మి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి మంజూరు చేసిన నిధులతో నిర్మిస్తున్న డ్రైయిన్లను ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు పరిశీలించారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఏళ్ల తరబడి డ్రైయిన్లు నిర్మించాలని కోరినా పట్టించుకోలేదని మేరీరాజు తెలిపారు. డ్రైయిన్ల నిర్మాణానికి సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరికి ఎంపీటీసీలు తోట విజయకుమారి, పులిపాటి ఆనంద్, దెందులూరు ఏఎంసీ డైరెక్టర్ పులిపాటి శ్యామలా దేవి, పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కొంగర రత్నకుమార్ అబ్బాస్, వార్డు మెంబర్ రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు కామిరెడ్డి బాలు, పార్టీ స్థానిక కార్యకర్తలు, గ్రామస్తులున్నారు.

నేరాల అదుపునకు సహకరించండి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): నేరాలకు అడ్డుకట్టకి సహకరించాలని త్రీ టౌన్ సీఐ కోమాకుల శివాజీ కోరారు. ఏలూరు త్రీ టౌన్ పరిధిలో కళాశాల సమీపంలో విద్యార్థులను తరలించే ఆటో డ్రైవర్లతో ఆయన శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నగరంలో కళాశాలల సమీపంలో ఆకతాయిలు విద్యార్థినులను ఈవ్ టీజింగ్ చేసే ప్రక్రియకు చరమగీతం పాడేందుకు ఆటో డ్రైవర్లతో ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. విద్యార్థులను ఆటో డ్రైవర్లు తరలించే సమయంలో ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు గురిచేస్తే వెంటనే మూడో పట్టణ సీఐ ఫోన్ నెంబర్ లేదా డయల్ 100కు తెలియజేయాలని కోరారు. ఆటోల్లో విద్యార్థులను స్కూలుకు తీసుకొచ్చే, తీసుకెళ్లే సమయంలో తగిన జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్య తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మూడో పట్టణ పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం దిశగా కృషి చేస్తే ఉన్నత స్థానం



విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

పెదవేగి : లక్ష్యం దిశగా కృషి చేస్తే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరవచ్చని సెట్‌వెల్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎండి హెచ్ మెహరాజ్ అన్నారు. శుక్రవారం పెదవేగి మండలం విజయరాయి ఉన్నత పాఠశాల్లో 9, 10వ తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెహరాజ్ మాట్లాడుతూ యువత వ్యక్తిత్వ వికాసం అభివృద్ధి చేసుకోవాలని కోరారు. కెరీర్ కౌన్సిలర్ ఆర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెట్‌వెల్ ఏఓ కెజే కెనడి, యస్ పట్టాభిరామ్, ప్రసాద్ హెచ్‌ఎం ఎంవీ రమణ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పంచాయతీ వార్డుల ఉప ఎన్నికలకు సర్వం సిద్ధం



కాకర్లమూడి పోలింగు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో ఆంజనేయులు, తహసీల్దారు వెంకటరమణ



పోలసానిపల్లి పోలింగ్ కేంద్రంలో ఎన్నికల సిబ్బందికి సూచనలందిస్తున్న తహసీల్దార్ తదితరులు

- నేడు ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్
- మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్



పోలింగ్ మెటీరియల్ అందజేస్తున్న అసిస్టెంట్ ఎలక్షన్ అథారిటీ, ఎంపీడీఓ ఏబీపీవీ లక్ష్మి

భీమడోలు: పోలసానిపల్లి 12వ వార్డు ఉప ఎన్నికల నిర్వహణకు ఎన్నికల అధికారులు శుక్రవారం ఏర్పాట్లు పూర్తి చేసారు. గ్రామంలోని– 2 ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఈనెల 19వ తేదీ శనివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ఎన్నికల పోలింగ్ ప్రక్రియ జరుగుతుంది. ఆ వార్డు పరిధిలో 326 మంది ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 163, స్త్రీలు 163 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేసి విజేతను ప్రకటించి వారికి ధ్రువీకరణ పత్రాన్ని అందిస్తారు. అభ్యర్థితో ప్రమాణ స్వీకారం చేయిస్తారు. ఎన్నికను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పంచాయతీరాజ్, రెవెన్యూ, పోలీస్ యంత్రాలు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. పోలింగ్ సామగ్రిని పోలింగ్ కేంద్రానికి తరలించి సిబ్బందికి సరఫరా చేసారు. రెండు బ్యాలెట్ బాక్స్‌లను, బ్యాలెట్ పత్రాలను, ఓటర్ల జాబితాలను అందించారు. పోలింగ్ కేంద్రంలోని ఏర్పాట్లను భీమడోలు ఎంపీడీవో సీహెచ్ పద్మావతి దేవి, తహసీల్దార్ ఎం.ఇందిరాగాంధీ, ఎన్నికల అధికారిణి జీవన సంధ్య తదితరులు పరిశీలించారు. ఎన్నికల సిబ్బందికి పలు సూచనలందించారు. ఎన్నికల సిబ్బంది తొందరపాటు నిర్ణయాలకు తావివ్వకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామంలో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. భీమడోలు సీఐ వి.వెంకటేశ్వరరావు, ఎస్సై చావా సురేష్‌కుమార్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. వార్డు సభ్యుని ఉప ఎన్నిక బరిలో ముగ్గురు అభ్యర్థులు తలపడుతున్నారు. వైఎస్సార్ సీపీ బలపర్చిన అభ్యర్థి బొద్దాని ప్రసాద్, టీడీపీ, జనసేన అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఇప్పటికే ఎన్నికల ప్రచారం ముగిసింది. అభ్యర్థులకు స్టూలు, గౌన్, కుక్కర్ గుర్తులు కేటాయించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ ముత్తయ్య, సీనియర్ అసిస్టెంట్ శంకర్, ఏఎస్సై వి.వెంకటేశ్వరరావు, ఈవోలు ఎన్.ఠాగూర్, వైయూఎం సూర్యకుమార్ పాల్గొన్నారు.

ఎన్నికల సామగ్రి అందజేత

దెందులూరు: మండలంలో శనివారం మూడు గ్రామాల్లో నాలుగు పంచాయతీ వార్డులకు నిర్వహించనున్న ఉప ఎన్నిక నిమిత్తం ఎన్నికల సామగ్రిని శుక్రవారం పోలింగ్ బూత్‌లకు ఎన్నికల సిబ్బంది బందోబస్తు ద్వారా అందజేసినట్టు అసిస్టెంట్ ఎలక్షన్ అథారిటీ, ఎంపీడీఓ ఏబీపీవీ లక్ష్మి అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎన్నికలు నిర్వహించే నాలుగు వార్డులకు సంబంధించి పోలింగ్ సామగ్రిని ఎన్నికల అధికారులకు, సిబ్బందికి అందజేశారు. ఎన్నికలు నిర్వహించే బూత్‌ల్లో సిబ్బంది ఐడీ కార్డులు ధరించాలన్నారు.

వాహనాల తనిఖీ

దెందులూరు: దెందులూరు మండలంలో గ్రామ పంచాయతీ వార్డుల ఉప ఎన్నికలకు సర్వం ఏర్పాట్లు పూర్తయ్యాయని ఫ్లైయింగ్ స్క్వాడ్ ఇన్‌చార్జి దెందులూరు తహసీల్దార్ ఎన్వీ నాంచారయ్య అన్నారు. మండలంలో కొత్తగూడెంలో 5, 11 వార్డులు, కొవ్వలిలో 11వ వార్డు, గోపన్నపాలెంలో 11వ వార్డుకు ఉప ఎన్నిక పోలింగ్ శనివారం జరుగుతుందన్నారు. ఒక్కొక్క పోలింగ్ స్టేషన్‌కు నలుగురు ఎన్నికల సిబ్బందిని నియమించారన్నారు. గ్రామాల్లో, జాతీయ రహదారులపై ముమ్మరంగా వాహనాల్లో తనిఖీ నిర్వహించామన్నారు. నాలుగు పోలింగ్ స్టేషన్లల్లో తాగునీరు, విద్యుత్, ప్రహరీలు ఉన్నాయన్నారు. ఈ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్టు తహసీల్దార్ వివరించారు.

ఉప ఎన్నికల కోలాహలం

ఉంగుటూరు: కాకర్లమూడి గ్రామ పంచాయతీలోని 1, 5 వార్డులకు శనివారం పోలింగ్ నిర్వహించనున్నారు. ఈమేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు అధికారులు తెలిపారు. 1వార్డులో 147 ఓట్లు, 5వ వార్డులో 147 ఓట్లు ఉన్నాయి. కాకర్లమూడిలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్టు ఇన్‌ఛార్జి ఎంపీడీవో ఆంజనేయబాబు, తహసీల్దారు వెంకటరమణ, ఈవోపీఆర్డీ షంషుద్దీన్ తెలిపారు. అధికారులు పోలింగు కేంద్రాలను పరిశీలించారు. చేబ్రోలు ఎస్సై స్వామి పోలీసు సిబ్బందితో పర్యవేక్షిస్తున్నారు.

హోంగార్డుల సంక్షేమానికి ప్రాధాన్యత



హరిబాబుకు చెక్కు అందిస్తున్న ఎస్పీ మేరీ ప్రశాంతి

ఏలూరు టౌన్: ఏలూరు జిల్లాలోని హోంగార్డుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, ఉత్తమ సేవలు అందిస్తోన్న ప్రతి సిబ్బందికీ తమవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎస్పీ డి.మేరీ ప్రశాంతి తెలిపారు. ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ సమావేశ మందిరంలో పదవీవిరమణ చేసిన హోం గార్డు కె.హరిబాబుకు శాఖ తరఫున రావాల్సిన రూ.5,44,570 చెక్కు రూపంలో ఎస్పీ మేరీ ప్రశాంతి చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఏఆర్ ఆర్ఐ పవన్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.